# మహిమాన్వితం దక్షిణ కాళీమాత ఆలయం



**శ్రీకాళహస్తిత్రొట్టంబేడు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణకాశీగా ఉన్న ఇక్కడ పరమేశ్వరుడు వాయులింగేశ్వరుడగా వెలసి భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. ప్రతి ఏడాది దసరా మహోత్సవాల సందర్భంగా పట్టణంలో వెలసిన అమ్మవారి ఆలయాల్లోను, శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుంది. ఇక కనకాచలంపై వెలసిన దుర్గాంబ అమ్మవారు కూడా వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి భక్తులకోర్కెలు తీరుస్తుంటారు. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో దక్షిణకాళీమాత ఆలయం ఉంది.ఇది చారిత్రాత్మక,పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయం ఎంతో మహిమాన్వితంగా వెలసిన ఆలయంలో అమ్మవారు కైలాసగిరి కొండల్లో ఉన్న క్షేత్రపాలకుడు భైరవుడిని చూస్తూ ఉండడం విశేషం. అమ్మవారు ఇక్కడ దక్షిణంగా వెలసి ఉంటారు. ఈ ఆలయాన్ని 1989లో అప్పటి ట్రస్టుబోర్డు చైర్మన్‌గా ఉన్న దివంగత మాజీ మంత్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డి హయాంలో అభివృద్ధి చేశారు. ఒకనాడు పూరిగుడిసెలో ఉన్న ఆలయం నేడు ఎంతో అభివృద్ధి చెందింది. శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న ప్రతి ఒక్కరు ఇక్కడి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. కోరిన కోర్కెలుతీర్చే దక్షిణకాళీమాత ఆలయానికి తమిళనాడు నుంచి అధికసంఖ్యలో భక్తులు వస్తుంటారు. శక్తిస్వరూపిణిగా వెలసిన ఆలయాన్ని నాడు పట్టణానికి చెందిన సిద్దులుగారిజయబాబు సారధ్యంలో దాతల సహకారంతో అభివృద్ధి చేశారు. దసరా ఉత్సవాల్లో అమ్మవారు ఒక్కొక్క అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారు. కొద్దిరోజుల తర్వాత ఆలయాన్ని గ్రామస్తులు తామే పూజలు నిర్వహిస్తామని చెప్పడంతో ప్రత్యేక కమిటీని నియమించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తొలిరోజు అమ్మవారు స్వర్ణకవచాలంకృత ఆనందభైరవీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారు. సహస్రలింగేశ్వరాలయానికి ఈశాన్య భాగంలో కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన భైరవకోన ప్రముఖ దర్శనీయ క్షేత్రంగా విరాజిల్లుతోంది. పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో వేడాం దక్షిణ కాళికాదేవి ఆలయానికి సమీపంలో వెలసిన ఈ క్షేత్రంలో వెలసిన కాలభైరవుడు ఆనందకాలభైరవుడుగా భక్తులనుంచి పూజలందుకుంటున్నాడు. దక్షిణకాళికాదేవి ఆలయం నుంచి కేవలం ఓ అర్థకిలోమీటరు దూరం రోడ్డు మార్గం గుండా కొ ండ ఎక్కగానే మనకు సుందరమైన ఆలయం కనిపిస్తుంది. ఇక్కడికి పక్కనే జలపాతం వద్ద ఉన్న శివలింగంకు ఓ ప్రత్యేకత ఉంది. కొ ండకోనల నుంచి వచ్చే జలధార శివలింగంపై పడి కిందికి జాలువారుతుంటుంది. దీంతో ఇక్కడి శివలింగం జలలింగంగా భక్తులకు దర్శనమిస్తుంటుంది. శివాలయంలో ఈశాన్యం వైపున కాలభైరవుడు క్షేత్రపాలకుడుగా ఆలయానికి రక్షకుడుగా ఉండటం పరిపాటి. కాగా కైలాసగిరుల్లో వెలసిన సహస్రలింగేశ్వరాలయానికి ఈశాన్యంలో వెలసిన కాలభైరవ విగ్రహం చాలా కాలం పూజలకు నోచుకోకుండా ఉండేది. ఇక్కడ ఉన్న సుందరమైన కాలభైరవుని విగ్రహాన్ని స్వయంగా పరిశీలించిన అప్పటి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు ఇక్కడ కాలభైరవునికి ఆలయాన్ని నిర్మించేందుకు కృషి చేశారు. ముందుగా ఇక్కడ కొండపైకి రోడ్డు వేయించి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి లైట్లు వేయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నిధులతో స్వామివారికి ఆలయం నిర్మించేలా చూశారు. ఇక్కడ నిర్మించిన ఆలయం లింగాకారంలో ఉండటం ఓ ప్రత్యేకత. ఇక ఆలయం పై భాగంలో అష్టభైరవులను ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ అష్ట నాగదేవతలైన కాళింగ, రాజలింగ, త్రినర్తన, నాగరాజు, నాగరాణి, శివలింగ, శివశక్తి, త్రిపురసర్పాలను ప్రతిష్టించారు.

దీంతో పూజలకు దూరంగా ఉన్న ఇక్కడి కాలభైరవుని నిత్యం పూజలు జరుగుతున్నాయి. అంతేకాకుండా రోజు పలువురు భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుండటంతో దర్శనీయక్షేత్రంగా మారింది. ఇక్కడ కాలభైరవునికి రోజు సాదారణ పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి ఆది, మంగళవారాల్లో ఉదయం 10 గంటలు, సాయంత్రం 7 గంటలకు విశేష అభిషేకాలు పూజలు నిర్వహిస్తుంటారు. కొండపై ప్రకృతి రమణీయమైన ప్రదేశంలో వెలసిన ఈ క్షేత్రాన్ని స్థానికులే కాకుండా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు పెద్దసంఖ్యలో దర్శిస్తుంటారు. కాగా మార్గశిర మాసంలో వచ్చే అష్టమి కాలభైరవాష్టమి కావడంతో సోమవారం కాలభైరవస్వామివారికి విశేష అభిషేకాలు,పూజలు నిర్వహించనున్నారు. ఒక్కసారి ఇక్కడి ఆలయాలను సందర్శించాల్సిందే మరి. వేడాంలో వెలసిన అమ్మవారు తొలిరోజు ఆనందభైరవిగా, రెండోరోజుబాలాత్రిపురసుందరిగా, మూడోరోజు గాయత్రీదేవిగా, నాలుగోరోజు అన్నపూర్ణాదేవిగా, ఐదో రోజు లలితా త్రిపుర సుందందరి దేవిగా, ఆరో రోజు మహాలక్ష్మిదేవిగా, ఏడో రోజు సరస్వతీదేవిగా(మూలానక్షత్రం), ఎనిమిదోరోజు వనదుర్గాదేవిగా, తొమ్మిదోరోజు మహిషాసురమర్ధినిగా, పదోరోజు రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు.

## తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అపశ్రుతి

## సూడి ఆవు మృతి

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి స్వయంభూ శిలావాల్మీక శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీదేవీ నవరాత్రుల ప్రారంభం అవుతుండగనే ఘోరం జరిగింది. ఆదివారం రాత్రి నిండు సూడి ఆవు గోశాలలో మృతి చెందింది. దేవాలయ ప్రాంగణ పరిసరాల్లో నెలకున్న అపరిశుభ్రత, కలుషిత నీరు, పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు వెరసి ఆలయ నిర్వాహకుల నిర్వాకాన్ని తేటతెల్లంచేస్తున్నాయి. పాలకవర్గం, అధికారగణంలో లోపించిన శ్రద్ధ, పవిత్రలు ఆలయాన్ని సందర్శించిన వారికి కళ్ళకుకట్టినట్లు కన్పిస్తున్నాయి. పవిత్ర తీర్థంగా భావించే కోనేటి నీరు కటిక విషంలా మురుగుతో దర్శనమిస్తోంది. ఇక సత్రాల్లో, భక్తులు సంచరించే ప్రాంతాల్లో ఏమాత్రం పవిత్రత గాని, స్వచ్ఛతగాని బూతద్దంతో వెదికినా కన్పించేలా లేవు. పండుగ పర్వదినాలు ప్రారంభం అవుతుండగా సూడి గోమాత మృతి చెందటం ఏవో ఉపద్రవాలకు సంకేతంలా భక్తులు వ్యాకులత చెందుతున్నారు. అయితే ఆలయ కార్యనిర్వహణాధికారి ఆవు మృతిపై మాట్లాడుతూ వారం రోజులుగా ఆవు అస్వస్థతతో వున్నదని, ఆవు మృతి చెందటం బాధాకరమేనని అయితే కారణాల గురించి పశువైద్యాధికారుల ద్వారా తెలుసుకుంటామని అన్నారు.

## యువ కార్మికులందరినీ యూనియన్ పట్టాలపై నడిపిస్తాం

### - రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ యూత్ కోఆర్డినేటర్ సుధాకర్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పనిచేస్తున్న యువ కార్మికులందరినీ కలుపుకుని ఏకతాటితో యూనియన్ పట్టాలపై నడిపిస్తామని డివిజన్ యూత్ కోఆర్డినేటర్‌గా నియమితులైన సుధాకర్‌తెలిపారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ విద్యుత్ విభాగంలో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న ఆయన 2002 సెప్టెంబర్‌లో రైల్వే సర్వీసులో చేరారు. అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య, రైల్వే మజ్దూర్ యూనియన్ విధానాలకు, సిద్ధాంతలకు ఆకర్షితులై సామాన్య కార్యకర్తగా మజ్దూర్ యూనియన్‌లో చేరిన నాటి నుంచి రైల్వే కార్మిక హక్కుల కోసం, పరి రక్షణ కోసం తన పోరాట పటిమతో అహర్నిశలు కృషి చేస్తున్నారు. సుధాకర్ సేవలను గుర్తించి మజ్దూర్‌యూనియన్ డివిజన్, జోనల్ కార్యవర్గాలు యూనియన్ డీజిల్ షెడ్ బ్రాంచి చైర్మన్‌గాను, రైల్వే ఉద్యోగుల సహకార సొసైటీ డైరెక్టర్‌గా, ప్రస్తుతం డెలిగేట్‌గా కొనసాగి స్తోంది. తాజాగా సుధాకర్‌ను డివిజనల్ యూత్ కోఆర్డి నేటర్‌గా నియమించాలని జోనల్ కార్యదర్శి శంకర్‌రావును కోరుతూ, డివి జనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ లేఖ రాశారు. డివిజన్ ప్రతిపాదనను ఆమోదించిన జోనల్ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌ను మజ్దూర్ యూని యన్ గుంతకల్లు డివిజనల్ యూత్ కోఆర్డినేటర్ నియమించారు.



అన్నక్యాంటీన్‌లో భోజనం చేస్తున్న రోజూవారి కూలీలతో ముచ్చటిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

## నిరుపేద కూలీల ఆకలి తీర్చేందుకే నిరవధిక అన్నక్యాంటీన్

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ఒక్కాడితేగాని డొక్కాడని రోజూవారి కూలీలు, తాపీ, మట్టి పనులకు వెళే ్ళ కార్మికులు, శ్రామికులు ఆకలితో ఇబ్బందిపడకుండా వారి ఆకలిని తీర్చేందుకే అన్నక్యాంటీన్‌ను నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, అన్న నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకునే పట్టణంలోని సీతారామపురంలో అన్నక్యాంటీన్‌లో మంగళవారం 75వ రోజు పేదలు, కూలీలకు అన్నదానం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ రాజగోపాల్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్ పేదలు, రోజూవారీ కూలిపనులకు వెళ్ళే కార్మికులకు వరప్రసాదంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పద్మనాభుని కుటుంబరావు మంగళవారం అన్నప్రసాదం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కేళీ నాగేశ్వరరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జోజి, ఎం శౌరి, కె సైదులు తదితరులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా రెండు సంవత్సరాలపాటు నాయకత్వం వహిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్‌ను అభినందిస్తూ టిడిపి నాయకులు మంగళవారం రఘురామ్‌ను ఆత్మీయంగా సన్మానించారు. రెండు సంవత్సరాలుగా తనదైన శైలిలో తన బాధ్యతలను స్ఫూర్తి దాయకంగా నిర్వహించారని జగ్గయ్యపేట నియోజకవర్గ బిసి సంఘ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ్మ, అలాగే చిల్లకల్లు టిడిపి నాయకులు తాళ్ళూరి వెంకటేశ్వర్లు, కారుపాటి డేవిడ్, శివరాత్రి శ్రీనివాసరావు, మల్లెబోయిన జ్వాల, డి నాగభూషణం, శశి రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని విద్యానగర్ ధనంబోడు కాలనీకి పోవు మార్గంలోగల రైల్వే బ్రిడ్జి కిందకు వరదనీరు చేరుకోవటంతో కాలనీ వాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం నివాసితుల సమస్యను తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్యసైదా వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్ళటంతోపాటు జెసిబిని రప్పించి తద్వారా నిలిచిపోయిన వరద నీటిని తొలగింపజేశారు. సకాలంలో స్పందించిన కౌని ్సలర్ అలేఖ్యసైదాకు, మున్సిపల్ సిబ్బందికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## ఏడుతలల పెద్దశేషునిపై ఏడుకొండల వాడు

### - తొలివాహనసేవలో సిఎం జగన్ పూజలు



**తిరుమల,సెప్టెంబర్ 27 ప్రభాతవార్తప్రతినిధి:** సత్యయుగంలో వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగా... కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా భక్తులచేత కీర్తింపబడుతూ పూజలందుకుంటున్నాడు. ఏడాదిలో తొమ్మిదిరోజులు వరుసగా జరిగే బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు మంగళవారం రాత్రి మలయప్పస్వామివారు శ్రీదేవిభూదేవులతో కలసి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు.

రాత్రి 9గంటలకు వాహనమండపంవద్ద బంగారు పెద్దశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని, అక్కడ నుంచి ఊరేగుతూ ఆలయ మాఢవీధుల్లో నిరీక్షిస్తున్న భక్తులను కటాక్షించాడు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్త భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాలు, డ్రమ్స్ వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ స్వామివారివాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది. తొలివాహనసేవలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని శ్రీనివాసుడి ఆశీస్సులందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి,ఆర్‌కె రోజా, కొట్టుసత్యనారాయణ, ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, చింతలరామచంద్రారెడ్డి, ఆదిమూలం,కిలివేటి సంజీవయ్య, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి డిజిపి రాజేంద్రనాథరెడ్డి,అనంతపురం డిఐజి రవిప్రకాష్, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## నిత్యకల్యాణస్వామికి ప్రతినిత్యం సేవలే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు,కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరునికి సప్తగిరులపై ప్రతిరోజూ ఉత్సవమే. ఆనందనిలయంలో స్వయంభువుగా నిలిచి ఉన్న సాలగ్రామశిలామూర్తి శ్రీవేంకటేశ్వరుడు. సుమారు 10అడుగుల ఎత్తుతో, చతుర్భుజాలతో ,శంకచక్రాలతో ,కటివరద హస్తాలతో,లక్ష్మీకౌస్తుభంతో దేదీప్యమానంగా ప్రకాశిస్తూ....అశేషభక్తజనావళికి కనువిందు కలిగించే కమనీయమూర్తి. ఈ ఏడాది స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతూన్నాయి.

-శ్రీవారి నిత్యోత్సవాలు":

తిరుమలలో శ్రీవేంకటేశ్వరుడు తనచెంతకు వచ్చే భక్తులను కటాక్షిస్తూ కష్టాలు తీరుస్తున్నాడు. అంతటి పవిత్రమైన నిండైన హృదయంగల వేంకటేశ్వరునికి ఆలయంలోపల ,వెలుపల జరిగే నిత్యోత్సవాల్లో సుప్రభాతసేవ, తోమాలసేవ, అర్చన, నైవేద్యం, కల్యాణం, వసంతోత్సవం, డోలోత్సవం, ఉయ్యాలసేవ, ఏకాంతసేవలు ప్రధానమైనవి.

-ఝసుప్రభాతసేవ":

శేషాచలకొండల్లో వేంకటాచలంపై కొలువైన శ్రీవేంకటేశ్వరుని ప్రతిరోజూ వేకువజామున బ్రహ్మముహూర్తంలో తెల్లవారుజామున 2.30గంటల నుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవిజయుల అనుజ్ఞతో"కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది.

-ఝతోమాల సేవ":

ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు ఇతర విగ్రహాలకు పుష్పమాలతో, తులసి మాలలతో అలంకరించే కార్యక్రమం తోమాలసేవ. స్వామివారి భుజాలమీదనుంచి వేలాడేటట్లు అలంకరిస్తారు. ఆర్జితం చెల్లించిన భక్తులు ఈ సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారు. సాయంత్రం ఆలయంలోపల జరిగే తోమాల సేవ ఏకాంతమే.

-ఝఅర్చన":

భగవద్‌శక్తి దినదినాభివృద్ధి కావడానికి చేసే ప్రధాన ప్రక్రియ. ఆగమశాస్త్రోక్తంగా అర్చన సేవ ఉపచారాలు చేస్తారు. అనేక మంగళకరములైన ఔషధాల ద్రవ్యాలతో, అనేక పుష్పాలతో, తులసీ పత్రములతో అర్చన జరుపుతారు. సహస్రనామార్చన, అష్టోత్తరనామాలతో, కేశవాది ద్వాదశ నామాలతో పూజ చేస్తారు. లోకక్షేమం, సర్వజనసుభిక్షార్థం, సమస్త సన్మంగళావాప్త్యర్థం జరుపబడుతుంది.

### భగవంతుని బ్రహ్మోత్సవాలకు సపరివార దేవతలను ఆహ్వానిస్తూ

## వేడుకగా ధ్వజారోహణం

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోట బ్రహ్మాండనాయకుడు....ఆదిమద్యాంతరహితుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం వేడుకగా ధ్వజారోహణం నిర్వహించారు.



సప్తగిరుల్లో తొమ్మిదిరోజులుపాటు నిర్వహించే శ్రీనివాసుడి సాలకట్ల బ్రహ్మోత్సవాల విజయవంతానికి సకలదేవతామూర్తులను ఆహ్వానిస్తూ మంగళవారం సాయంత్రం ఆలయ మాఢవీధుల్లో గరుడునిచిత్రపటం జీయరుస్వాములు, ఆలయ అర్చకులు, అధికారులు, పాలకమండలి పెద్దలు కలసి మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు.శ్రీవారి వాహనమైన గరుడుని చిత్రాన్ని కొత్తవస్త్రంమీద చిత్రీకరించి దీన్నిఝగరుధధ్వజపటం"అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులైన శ్రీమలయప్పస్వామి, శ్రీదేవిభూదేవుల సమక్షంలో గోధూళి లగ్నమైన మీనలగ్నంలో కొడితాడుకు కట్టి నూతనకేతనాన్ని వేదపండితులు వేదమంత్రాలతో, మంగళవాద్యాలతో సాయంత్రం 5.15గంటల నుంచి 6.15గంటల మధ్య బంగారు ధ్వజస్తంభంపై ఎగురవేశారు. ఈ ఘట్టంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ఆరంభంజరిగింది. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం(పెసరపులగం)నివేదించారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, నరసింహదీక్షితులు, బోర్డు సభ్యులు మారుతీప్రసాద్, శ్రీరాములు, సివిఎస్‌వో నరసింహకిశోర్, ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, పిఆర్‌వో డాక్టర్ తలారి రవి, ఏపిఆర్‌వో నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.

# 3కోట్లతో తిరువూరులో 100 పడకల ఆసుపత్రి : ఎమ్మెల్యే కె.రక్షణనిధి

**ఎ కొండూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ కేంద్రంలో రూ.3కోట్ల ప్రభుత్వ నిధులతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రస్తుత కమ్యూనిటీ ఆసుపత్రిపై అంతస్థులో చేపట్టనున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే గడపగడపకు తిరిగి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుని, ప్రజలు చెప్పే సమస్యలు విని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో కిడ్నీ డయాలసిస్ బాధితులకు పక్షవాతం రోగులకు ప్రభుత్వం పెన్షన్ ఇంకా ఇతర సదుపాయాలు కల్పించి వారికి అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. అలాగే తిరువూరు ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని రోగులు, విజయవాడ - నూజివీడు కేంద్రాలకు వెళ్లకుండా ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం తిరువూరు నియోజకవర్గానికి కలుసుకుని రూ.2కోట్ల నిధులలో ఎక్కువగా ఎ కొండూరు మండలంలో ఖర్చుపెట్టి ీ కిడ్నీ' రహిత మండలంగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ మండలానికి వైఎస్సార్ చేయూత కింద రూ.6.5 అక్క చెల్లెమ్మలకు అందచేసినట్లు తెలిపారు. అలాగే ఎస్సీ ఎస్టీ బిసి ఏరియాల్లో అంతర్గత రహదారులకు రూ.10లక్షలతో పాటు సిఎం అభివృద్ధి నిధుల నుండి రూ.5 లక్షలు అదనంగా మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కిడ్నీ వ్యాధిపట్ల, రోగుల పట్ల ఏ మాత్రం శ్రద్ధ వహించలేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు కృష్ణా శుద్ధి జలాలు పైప్ లైన్ ద్వారా అందించడానికి ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఫైల్ తయారు చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ మంత్రి ముత్యాల నాయుడులు ప్రధాన కార్యదర్శికి పంపారని త్వరలో కృష్ణా శుద్ధి జలాలు తిరువూరు నియోజకవర్గానికి రప్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో జగనన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమ పార్టీ గెలుపుకు శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ చేయూత లబ్దిదారులు సిఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే రక్షణనిధి, ఐసిడిఎస్ కంభంపాడు సెక్టార్ సూపర్‌వైజర్ గద్దె ఝాన్సీ సీమంతం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, వైస్ ఎంపిపిలు, జి.శివారెడ్డి, సిద్దం పద్మ, సర ్పంచ్ కోలా శ్రీను, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, తిరువూరు ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పీటిసి యరమల రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్‌లు నరెడ్ల వీరారెడ్డి, అత్తునూరు వెంకటరెడ్డి, తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి, గుర్రాల

వెంకటరావు, పాలం ఆంజనేయులు ఎంపిటిసి మెంబర్లు ఆంగోతు జాని, కోట పుల్లారావు, మూడు రవి, సర్పంచ్ లావూరి, సీతామహాలక్ష్మి, మోర్ల సాంబశివరావు, బత్తుల వెంకయ్య, బి.వెంకటనర్సయ్య, మారెపోగు మహేష్‌బాబు, కుక్కల వైకుంఠరావు, జాలా ముత్తు, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, మండల పిఆర్ఎఇ సాంబశివారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నవీన్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్‌కె టిప్పుసుల్తాన్, వెలుగు ఎంపిఎంఆర్ సత్యం ఏరియా కో ఆర్డినేటర్ పీక్లానాయక్, ఎమ్మార్వో చాట్ల వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# పేదలకు మేలుచేసే పార్టీ వైఎస్సార్సీ

### - సంక్షేమ పథకాలను అడ్డుకునే స్థాయికి దిగజారిన టిడిపి

### - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శ

**అనంతపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో:** పేదలకు సాయం చేసే పార్టీ వైసీపీ అయితే.. సంక్షేమ పథకాలను పేదలకు అందకుండా అడ్డుకునే పార్టీ టీడీపీ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్ చేయూత లబ్దిదారులకు



మెగా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

నగరంలోని ఒకప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల పథకాలను ముఖ్యంగామహిళల ఇబ్బందులను గుర్తించి అధికారంలోకి రాగానే మహిళాసంక్షేమానికి తోడుగా ఉంటారని భరోసా కల్పించారన్నారు. ప్రజా ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి మహిళా సంక్షేమం అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ అన్ని పథకాలలోనూ మహిళలచే అగ్రతాంబూలం ఇస్తున్నారన్నారు. అందులో భాగంగానే వైఎస్ఆర్ చేయూత పథకాన్ని కోవిడ్ వంటి విపత్తు ఎదురైన వరుసగా మూడవ ఏడాది అక్క చెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా నగదు జమా చేశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తుంటే ప్రతిపక్ష టీడీపీతోపాటు ఇతర పార్టీలు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేదలకు మేలు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలకు ఎందుకంత కడుపు మంట అని అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా మద్దతుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు.